# 'దాసరి' నామినేషన్‌కు తరలిన శ్రేణులు




నినాదాలు చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

పెద్దపల్లి రూరల్, నవంబర్ 9: పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా దాసరి మనోహర్‌రెడ్డి నామినేషన్ వేయగా ఆయన మద్దతుగా పెద్దపల్లి మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు జిల్లా కేంద్రానికి ఎత్తున తరలి వచ్చారు. ఎంపీపీ బండారి స్రవంతీ శ్రీనివాస్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్, మండల కన్వీనర్ మేకల లక్ష్మణ్ యాదవ్, పెద్దపల్లి, అప్పన్నపేట సింగిల్ విండో చైర్మన్లు మాదిరెడ్డి నర్సింహారెడ్డి, దాసరి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో అప్పన్నపేట, బ్రాహ్మణపల్లి, రాఘవాపూర్, కాసులపల్లి, గుర్రాంపల్లి, గౌరెడ్డిపేట, ముత్తారం, హన్మంతునిపేట, అందుగులపల్లి, సబ్బితం, బొంపల్లితో పాటు పలు గ్రామాలకు చెందిన పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయానికి ర్యాలీగా చేరుకున్నారు. వారంతా దాసరి మనోహర్‌రెడ్డికి మద్దతుగా ఆర్డీవో కార్యాలయం వరకు వెళ్లారు.

**తరలిన బీఆర్ఎస్ శేణులు**

జూలపల్లి,నవంబర్ 9 : బీఆర్ఎస్ పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి నామినేషన్ దాఖలు నేపథ్యంలో గురువారం మండలం నుంచి పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు తరలివెళ్లారు. జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, వైస్ ఎంపీపీ మొగురం రమేశ్, సర్పంచులు మేచినేని సంతోష్ రావు, కొత్త శకుంతల రవీందర్, బంటు ఎల్లయ్య, మాంకాలి తిరుపతి, తొంటి పద్మబుచ్చయ్య, సొల్లు పద్మశ్యామ్, ఎంపీటీసీ సభ్యులు తమ్మడవేని మల్లేశం, కత్తెర్ల శ్రీనివాస్, ఆర్‌బీఎస్ మండలాధ్యక్షుడు విశారపు వెంకటేశం, ఏఎంసీ మాజీ చైర్మన్ కంది చొక్కారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ లోక రవీందర్‌రెడ్డి, నాయకులు కూసుకుంట్ల రాంగోపాల్‌రెడ్డి, తొగరు శ్రీనివాస్, నాడెం మల్లారెడ్డి, చొప్పరి శేఖర్, పొలవేని సతీశ్, మద్దెల స్వామి పాల్గొన్నారు.




మాట్లాడుతున్న విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ వేణుగోపాలాచారి

# సమస్యల పరిష్కారానికి వినియోగదారుల వేదిక

**• ఫోరం చైర్మన్ వేణుగోపాలాచారి**

ఓదెల, నవంబర్ 7: విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికే వినియోగదారుల ఫోరం పని చేస్తున్నదని విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ వేణుగోపాలాచారి తెలిపారు. ఓదెల సబ్ స్టేషన్‌లో గురువారం ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలాల విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించారు. ఇందులో పలు గ్రామాల నుంచి విద్యుత్ వినియోగదారులు హాజరై తమ సమస్యలను ఫోరం దృష్టికి తీసుకువెళ్లారు. ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, లోవోల్టేజీ, స్తంభాలు వేయాలని కోరుతూ పలువురు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ తదితర సమస్యలపై పలువురు అర్జీలు ఇచ్చారు. వేదికలో ఫోరం సభ్యులు చరణ్‌దాస్, నరేందర్, ఎస్ఈ బొంకూరి సుదర్శన్, డీఈ తిరుపతి, ఏడీ మధుకర్, రెండు మండలాల ఏఈలు మోహన్, రాజమల్లు, శ్రీనివాస్, ఏవో రాజ్‌కుమార్, వివిధ గ్రామాల నుంచి వినియోగదారులు, ట్రాన్స్‌కో అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.




మాట్లాడుతున్న జడ్జి డీ హేమంత్ కుమార్

# జాతీయ న్యాయ సేవా దినోత్సవం

పెద్దపల్లి కమాన్, నవంబర్ 9 : జాతీయ న్యాయ సేవా దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా జిల్లా కోర్టు జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ డాక్టర్ డీ హేమంత్‌కుమార్ మాట్లాడారు. ఏటా నవంబర్ 9న జాతీయ న్యాయ సేవా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు, పిల్లలు, ఎస్సీ, ఎస్టీ వర్గాలు, దివ్యాంగులు, పారిశ్రామిక కార్మికులు, విపత్తు బాధితులు, మానసిక చికిత్సాలయంలో ఆశ్రయం పొందుతున్న వారు, మానవ అక్రమ రవాణా బాధితులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉచితంగా న్యాయ సహాయం అందజేస్తున్నదని వివరించారు. గతంలో లోక్ అదాలత్‌లో సుమారు 14వేల కేసులను కక్షిదారులు రాజీ చేసుకున్నారని జడ్జి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం అర్జున్, జూనియర్ సివిల్ జడ్జి రాణి, నుచ్చు శ్రీనివాస్, డీవీఎస్ మూర్తి, సంతోష్‌కుమార్, వంగ శంకర్, కక్షిదారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

ధర్మారం,నవంబర్9: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తనుగుల సత్యనారాయణ హెచ్చరించారు. పత్తిపాక, నర్సింగాపూర్‌లో గురువారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా ప్రచారాన్ని శాంతి యుతంగా నిబంధనల మేరకు ప్రచారం చేసుకోవచ్చనారు. ప్రచార సమయంలో పరస్పర దాడులకు పాల్పడడం, రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పార్టీలను కించపరుస్తూ సోషల్ మీడియా, వాట్సప్‌లలో పోస్టులు పెడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రామాల్లో అక్రమంగా అక్రమంగా మద్యం విక్రయించడం నిషేధమని, ఒక వేళ ఎవరైన విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు.

# విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

ధర్మారం,నవంబర్9: పాఠశాల ఆవరణలో కిచెన్ గార్డెన్ పెంచి విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని జిల్లా విద్యాధికారి డీ మాధవి ఉపాధ్యాయులకు సూచించారు.మండలంలోని కొత్తూరు, కటికెనపల్లి జడ్పీ, ప్రాథమిక పాఠశాలలను డీఈవో మాధవి గురువారం సందర్శించారు. ఆయా పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ల ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. ఏయే కూరగాయలు పెంచాలో, ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోవాలో తెలిపారు. ఆయా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు కే సత్యం, ప్రభాకర్ రెడ్డి, ఎంపీడీవో భీమ జయశీల, ఉపాధ్యాయులు మల్లయ్య, రేవతి, ఏపీవో రవి, ఉపాధ్యాయులు తదిరులు పాల్గొన్నారు.

# మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు



పోస్టర్లు విడుదల చేస్తున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, అధికారులు

పెద్దపల్లి, నవంబర్ 9: జిల్లాలో రైతులు పండించిన నాణ్యమైన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్‌తో కలిసి కలెక్టర్ వరి పంట మద్దతు ధర వాల్ పోస్టర్ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, జిల్లాలో వానాకాలం (ఖరీఫ్) 2023-24 సీజన్‌కు సంబంధించి రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. క్వింటాల్ గ్రేడ్ ఏ రకం ధాన్యానికి రూ. 2203, సాధారణ రకం ధాన్యానికి రూ. 2183 ధర నిర్ణయించినట్లు వెల్లడించారు. రైతులు తమ పంటకు మద్దతు ధర పొందడానికి నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. ధాన్యం విక్రయించే సమయంలో రైతులు తమ ఫోన్ నెంబర్ ను ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతాకు లింక్ చేసి తీసుకొని రావాలని, ధాన్యం విక్రయించే సమయంలో ఓటీపీ కోసం సెల్ ఫోన్ తీసుకుని రావాలన్నారు. రైతులు మద్దతు ధర అంశంలో ఏవైనా సందేహాలు, ఫిర్యాదులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1967/ 18004 2500333 నందు సంప్రదించాలని సూచించారు. డీఆర్డీవో శ్రీధర్, జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

# దాసరి మనోహర్‌రెడ్డిని మరోసారి గెలిపించండి



పెద్దపల్లి : పెద్దపల్లి 26వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెద్దపల్లి, నవంబర్9: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి నియోజక వర్గ బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్దపల్లి పట్టణంలో ప్రచారం చేశారు. గురువారం రాత్రి పెద్దపల్లి 26 వార్డులో దాసరి మనోహర్‌రెడ్డి తరుపున ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అందించారు. మూడో సారి దాసరి మనోహర్‌రెడ్డిని అసెంబ్లీకి పంపించాలని కోరారు. కార్యక్రమంలో కుక్క విక్రమ్, పెర్క ప్రేమ్ కుమార్, పెర్క శ్రీకాంత్, కుక్క అభినవ్, కుక్క తనయ్ భాస్కర్, పెర్క శివ విజ్ఞాన్, ప్రశాంత్, సిద్ధూ, కుక్క శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్, నవంబర్ 9: పెద్దపల్లి మండలంలోని నిట్టూరులో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో కరపత్రాలను అందజేస్తూ ప్రచారం చేశారు. ఇక్కడ సర్పంచ్ ఆరెపల్లి కవిత వెంకట్రాజం, మాజీ సర్పంచ్ ఆకుల సువర్ణ శ్రీనివాస్, నాయకులు కాసర్ల జనార్ధన్‌రెడ్డి, మాదారపు వేణుగోపాల్ రావు,.వేల్పూరి సంతు, శ్రీరాముల శ్రీనివాస్, బండ సంపత్‌రావు, గిర్నేని కిరణ్‌రావు. బైరీ హరీష్, సందీప్,శ్రీనాథ్,అనిల్ పాల్గొన్నారు.



పెద్దపల్లి రూరల్ : నిట్టూరులో ప్రచారం చేస్తున్న నాయకులు